కుటుంబరావు కాస్త రెస్ట్ తీసుకుందా మని ఓ రోజు శలవు పెడదామను కున్నాడు.

"శలవా దేనికి? ఇంట్లో వుండి ఏం చేస్తారు? మహా ఎన్నేళ్ళు సర్వీసేడిసిం దని...ఆ తరువాత అంతా రెస్టే" భార్యా మణి రాజ్యం.




"అది కాదే"-ఏదో చెప్పబోయాడు.

"మరేం చెప్పకండి. లీవ్ ఎన్‌కాష్‌మెంట్ వుండగా ఇలా శలవు తగలేసుకుంటే ఏం వస్తుంది?"

"దానికో లిమిట్ వుందే...ఆ పైన వుండేవే నేను తీసుకుంటున్నది."

"ఎంత సర్వీసు తగలడిందని...ఎప్పుడూ ఇలాగే దుక్కలా వుంటారనేముంది...రేపు మంచం మీద పడితే శలవు కావద్దూ?"

"సరేలేవే...బయలుదేరుతున్నాను."

"వంట రడీ అయి కూర్చున్న దనుకుంటున్నా రేమో. గ్యాసు మధ్యలో ఆగి తగలడింది. ఎక్స్ట్రా సిలెండర్ కోసం ప్రయత్నం చేయమన్నానా. ఊహు!కాస్త కాఫీ వుంది. చెప్పబెట్టుకుని తాగి వెళ్ళండి, తాయా రమ్మ కబురెట్టిందట నిన్న సినిమాకెళ్ళినపుడు.ఎందుకో అడిగొస్తా"

"అలాగే త్వరగా వచ్చేస్తావు కదూ"

"ఏమిటి మీ ఉద్దేశ్యం...గంటలు గంటలు కూర్చుంటాననా. వచ్చాక వంట నేనే చేసుకుని ఛస్తానుగా."

"అది కాదే నాకు రైవ్సు అవుతుందని"

"ఆ మహా రైవ్సు ప్రకారం వెళ్ళాల్సిన కలెక్టర్ ఉద్యోగం కదూ...చెథవది ఎదుగూ బొదుగూ లేని గుమాస్తాగిరి. నేను కట్టుకున్న దగ్గర్నుంచి అదే పోస్ట్!"

'నిన్ను కట్టుకోవడం వల్లేనేమో' అన్న ఆలోచన మనసులోకి కూడా రాలేదు. పైగా "మరి నన్నేం చేయమంటావు?" అని అడిగాడు.

"మీ శక్తి తెలిశాక ఇంకేం చేయమంటాను? వస్తాను" అని వెళ్ళిపోయింది.

** ** **

అదీ కుటుంబరావు పరిస్థితి. ఎం.ఎ. గోల్డ్ మెడ లిస్ట్. తెలివైనవాడే. కానీ భార్యకు ఎదురు చెప్పలేని బలహీనత. ఆవిడ నోరంటే అందరికీ భయమే. ఏదో ఆఫీసుకు పోయి వస్తున్నాడు కనుక ఇంకా వున్నాడు.

సాధారణంగా కుటుంబరావు శలవు పెట్టాలను కోడు, పెద్దబ్బాయి ఉత్తర్నుంచి పను ల గురించేమైనా వ్రాస్తే తప్ప. డబ్బు ఇబ్బందులేం లేవు. ఆస్తిపాస్తులేవో వున్నాయి. మంచి పొజిషన్‌లో వున్న కొడుకులు ఏదో సంపుతూనే వుంటారు. వాళ్ళెపుడో అన్నారు వాలంటరీ రిటైర్మెంట్ తీసుకోమని.

** ** **

ఆ రోజు సాయంకాలం ఆరు దాటిపోయింది. అయినా ఇంకా ఆఫీసులోనే వున్నాడు కుటుంబరావు.

భవిష్యత్తును గురించిన భయం పూర్తిగా తొలగిపో యింది. మనసు తేలికపడి ఎంతో హాయిగా వుందిప్పుడు.

కొద్ది రోజుల్లో వైజాగ్‌లో బ్రాంచాఫీసు ఓపెన్ చేయబోతున్నట్లు, ఓ ఏడాదిలో గవర్నమెంట్ సర్వీసు ఎలాగో అయిపోబోతోంది కనుక ఆఫీసు అకౌంట్స్ అవి చూడాల్సి వుంటుందని లెటర్ వ్రాశాడు బాల్య మిత్రుడు బలరామ్.

లెటర్ పదే పదే చదువుకుని 'రిలీఫ్' ఫీలయ్యాడు కుటుంబరావు.

ఈ బహుమతి పొందిన రచనలలో మీకు నచ్చిన మినీ కథ వివరాలు దిగువ ఇచ్చిన కూపన్‌లో నింపి, పోస్ట్ కార్డుపై అంటించి మా కార్యాలయానికి పంపండి.

— ఎడిటర్

నాకు నచ్చిన కథ: ______________________

రచయిత/ రచయిత్రి: ______________________

పేజీ నంబరు: ______________________